అధికారులు కదల్లేదు.. అన్నదాతకు తప్పలేదు

శ్రమదానం చేస్తున్న రైతులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: వట్టిగెడ్డ జలాశయ పరిధి ప్రతాప సాగరం చెరువు దిగువన ఆక్విడెక్ట్ పాడైంది. దీంతో లక్ష్మీపురం, పరజపాడు గదబవలస ఆయకట్టు రైతులు సాగునీటికి ఇబ్బంది పడ్డారు. చేసేది లేక సోమవారం శ్రమదానంతో కాలువ పూడిక తీశారు. అక్విడెక్ట్ పైపులు, ఇసుక బస్తాలు వేసి నీరు వచ్చేలా పనులు చేసుకున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

★ విజయనగరానికి చెందిన ఓ విద్యార్థికి తొలివిడత కౌన్సెలింగ్‌లో విశాఖలోని ఓ మోస్తరు పేరున్న ప్రైవేటు కళాశాలలో సీటు వచ్చింది. రిపోర్ట్ చేయడానికి వెళ్తే రూ.500 తోపాటు ప్రవేశ రుసుము, సీఆర్టీ, స్టేషనరీ, ఏకరూప దుస్తులు ఇలా రూ.19,500 చెల్లించాలన్నారు. రెండోవిడతకు వెళ్తామని చెప్పి వెనక్కి వచ్చేశారు.

★ జిల్లా సరిహద్దును ఆనుకుని విశాఖ పరిధిలో ఉన్న ఓ కళాశాల.. యాజమాన్య కోటాలో ఈసీఈ సీటుకు తొలుత రూ.1.20 లక్షలుగా ఫీజు నిర్ణయించింది. రెండోవిడత కౌన్సెలింగ్‌లో అనుకున్న కళాశాల రాలేదని స్థానికంగా ఉన్న ఓ విద్యార్థి సీటు కోసం యాజమాన్యాన్ని సంప్రదిస్తే రూ.1.40 లక్షలు చెల్లించాలని, రూ.1.50 లక్షలకు పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పడంతో కంగుతిన్నాడు.

సీటుకో రేటు.. అదనపు పోటు!

- ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో దందా
- ఫీజులు.. ఇతర రుసుముల పేరిట బాదుడు

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఇంజినీరింగ్ విద్యార్థులపై కొన్ని ప్రైవేట్ కళాశాలలు అదనపు ఫీజుల కోసం ఒత్తిడి తెస్తున్నాయి. విశ్వవిద్యాలయం రుసుము, బిల్డింగ్ ఫండ్, ఏకరూప దుస్తులు, పుస్తకాల పేరుతో రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఒకప్పుడు సీఆర్టీ(క్యాంపస్ రిక్రూట్ ట్రైనింగ్) మూడో ఏడాదిలో ఉండేది. ఇప్పుడు మొదటి నుంచే డబ్బులు గుంజుతున్నారు.

అయోమయంలో క్రీడా కోటా అభ్యర్థులు

క్రీడల కోటాలో ఎంపికైన అభ్యర్థులు ఎటూ తేల్చుకోలేని పరిస్థితి. వీరికి జనరల్, సంబంధిత కేటగిరీలో తొలి రెండు విడతల్లో సీట్లు కేటాయించారు. రాష్ట్రంలో క్రీడా కేటగిరీలో 692 సీట్లు పెండింగ్‌లో ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. చేరితే ఆ కోటాలో మంచి సీటు కోల్పోతామని భయపడుతున్నారు. దీంతో కొందరు రెండు విడతల్లోనూ చేరకుండా ఉండిపోయిన పరిస్థితి ఉమ్మడి జిల్లాలో నెలకొంది. వీరిలో 274 మంది అర్హత పొందినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాకు సంబంధించి పదుల సంఖ్యలోనే అభ్యర్థులున్నారు.

జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం పరిధిలో 26 అనుబంధ కళాశాలలున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఎక్కువ మంది విద్యార్థులు స్థానికంగా ఉన్న రెండు, విశాఖ సరిహద్దులో ఉన్న మరో రెండు కళాశాలల్లో ప్రవేశాలకు మొగ్గుచూపుతున్నారు. తొలి, రెండో విడతలో దగ్గర కళాశాల, కోరుకున్న బ్రాంచి రానివారు యాజమాన్య కోటా సీట్లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటివరకు డిమాండ్ లేకపోయినా.. కళాశాలలు ఈ కోటాలో ఫీజులు పెంచుతున్నాయి.

ధ్రువపత్రాలు తీసుకోకూడదు..: ప్రవేశాల సమయంలో కళాశాలలు ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకోకూడదు. టీసీ మాత్రమే తీసుకోవాలి. విశ్వవిద్యాలయం ఫీజు మాత్రమే వసూలు చేయాలి. ఇతరత్రా రూపాల్లో వసూలు చేసినట్లు ఫిర్యాలొస్తే అధికారికంగా చర్యలు తీసుకుంటాం. కౌన్సెలింగ్ జరిగేవరకు అభ్యర్థులు కళాశాల మారితే డబ్బులు తిరిగి ఇచ్చేయాల్సిందే. కౌన్సెలింగ్ పూర్తయితే ఈ నిబంధనలు వర్తించవు. **- ఆచార్య వి.వి.సుబ్బారావు, ఉపకులపతి, జేఎన్‌టీయూ గురజాడ**

ఇవిగో పిల్లర్లు.. అదిగో పాఠశాల!

నిలిచిపోయిన పనులు

ఓ వైపు అసంపూర్తి భవనం.. ఇంకోవైపు ఎంత దుర్భరంగా చదువుకుంటున్నారో తెలిపే దృశ్యం. ఇదీ సాలూరు మండలంలోని సంపెంగిపాడు పంచాయతీ సుళ్లూరు గ్రామంలోని పాఠశాల దుస్థితి. 2013లో దీని నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. బిల్లులు విడుదల కాకపోవడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ ప్రభావం అక్కడ చదువుతున్న 27 మంది విద్యార్థులపై పడింది. రేకుల షెడ్డులోనే పాఠాలు వింటున్నారు. రేకులు ఎగిరిపోకుండా పెద్దపెద్ద కర్రలు దన్నుగా పెట్టారు. కూర్చోవడానికి గచ్చు కూడా లేదు. ఈ స్థితిలోనే చదువులు సాగిస్తున్నారు. సమస్యను ఎంఈవో-2 నాయుడు వెంకటరావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ప్రస్తుతం రేకుల షెడ్డులో నిర్వహిస్తున్న పాఠశాల

బాలిక గర్భవతైతే.. టీసీ ఇద్దాం.. ఇంటికి పంపేద్దాం!

- గురుకులాల్లో పర్యవేక్షణ లోపం
- ఆరోగ్య తనిఖీలు.. ఏఎన్ఎంలు ఎందుకు?

- న్యూస్‌టుడే, పార్వతీపురం

గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న బాలికలు గర్భం దాల్చుతున్న ఘటనలు ఒకదాని తర్వాత ఒకటి వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఓ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని(16) గర్భం దాల్చిన విషయం బయటకు వచ్చింది. ఇలా జరిగిన ప్రతిసారీ సంబంధిత విద్యార్థినులను బయటకు పంపించడం, తల్లిదండ్రులకు తెలిసే జరిగిందని తప్పించుకోవడం విద్యాలయాల్లో సాధారణమైపోయింది. తాజా ఘటనకు కూడా అధికారులు ఇదే సమాధానం చెబుతున్నారు. గర్భం దాల్చిన విద్యార్థినికి బదిలీ ధ్రువపత్రం ఇచ్చేస్తే తామే ఇంటికి తీసుకెళ్లిపోతామని తల్లిదండ్రులు అంగీకారం తెలిపినట్లు గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు విజయశాంతి చెప్పారు.

నిద్రపోతున్నారా.. నటిస్తున్నారా?

గురుకుల వ్యవస్థలో ప్రతి పాఠశాలలో ఆరోగ్య సహాయకులున్నారు. వారు పిల్లలకు ప్రతినెలా రుతుక్రమం వస్తున్నదీ, లేనిదీ పరిశీలించాలి. శానిటరీ న్యాప్‌కిన్స్ అందుబాటులో ఉంచడం, వినియోగం తీరు, బాలికల ఆరోగ్యం పర్యవేక్షించాలి. కౌమార బాలికల నెలసరి వివరాలను నమోదు చేయడానికి 'రెడ్‌బుక్' ఉంటుంది. దీన్ని సక్రమంగా నిర్వహించడం లేదు.

ప్రధానాచార్యుల కొరత

గురుకులాల్లో ఉన్నతస్థాయిలోనే పర్యవేక్షణ లోపం ఉంది. వీటిని నడిపించే బాధ్యతను తీసుకోవాల్సిన ప్రధానాచార్యులు లేరు. అవకాశం, అవసరాన్ని బట్టి పైరవీలు చేసుకొని సొసైటీ ప్రధాన కార్యాలయానికి డిప్యుటేషన్‌పై వెళ్లిపోతున్నారు. ఉపాధ్యాయులను బోధనేతర విధుల్లో వినియోగించకూడదనే నిబంధన విద్యాహక్కు చట్టంలో ఉన్నా గురుకులంలో అది అమలు కావడంలేదు.

వ్యవస్థను బలోపేతం చేస్తే..

◆ గురుకులాలను సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఉపసంచాలకులు పర్యవేక్షించాలి. వీరు అటువైపు వెళ్లడం లేదనే ఆరోపణలున్నాయి.

◆ గురుకుల పాలనా వ్యవస్థ, ఐటీడీఏ సమన్వయానికి ఓ విభాగం ఉంది. పార్వతీపురంలో ఒక పొరుగు సేవల ఉద్యోగితోనే నామమాత్రంగా ఇది నడుస్తోంది. ఈ వ్యవస్థలన్నీ బలోపేతం చేయడంతో పాటు పూర్తిస్థాయి ప్రధానాచార్యలను నియమిస్తే తప్ప గురుకులాలు తిరిగి గాడిలో పడే పరిస్థితి లేదు.

ఎన్ని ఘటనలు జరిగినా ఇంతేనా..

■ కురుపాం మండలంలో ఒక గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పొరుగు సేవల ఉపాధ్యాయుడు.. ఉన్నత పాఠశాల విద్యార్థినిని ప్రేమిస్తున్నానని ఇబ్బంది పెట్టగా ఆయన్ను విధుల నుంచి తప్పించి, బాలికను ఇంటికి పంపేశారు. చాలా రోజులపాటు ఈ విషయాన్ని బయటకు పొక్కనీయలేదు.

■ గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఓ గురుకులంలో చదువుతున్న విద్యార్థిని కొన్నాళ్ల క్రితం గర్భం దాల్చింది. కారకుడైన విద్యార్థి.. పెళ్లి చేసుకుంటానని చెప్పాడని యంత్రాంగం తూతూమంత్రంగా వ్యవహరించింది.

■ సాలూరు మండలంలోని ఓ పాఠశాలలో బాలిక కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొంది. ఈ విషయంలోనూ చర్యలు లేవు.

■ గత ఏడాది కురుపాంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఓ పాఠశాలలో విద్యార్థిని గర్భం దాల్చి ఎనిమిదో నెల వచ్చినంత వరకు ఎవరూ తెలుసుకోలేకపోయారు. అంటే వ్యవస్థలో విద్యార్థినులపై పర్యవేక్షణ ఎంత గొప్పగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఆదేశాలన్నీ గాలికి.. అవస్థలన్నీ వీరికి

బెడ్లు సరిపోక ఒకే మంచంపై సర్దుకుంటూ..

వారంతా నిరుపేదలు. ఆరోగ్యం క్షీణిస్తే కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేదు. పోనీ దగ్గర్లోని ప్రభుత్వాసుపత్రికి వెళ్దామంటే కనీస సదుపాయాలు కూడా కల్పించరు. జబ్బు చేసి వెళ్తే ఇంకో రోగం వచ్చేలా ఉన్నాయి అక్కడి పరిస్థితులు. ఇదీ సాలూరు ప్రాంతీయాసుపత్రి దుస్థితి. పేరుకే వంద పడకలు.. కానీ ఉన్నవి 83. రోజుకు 350 నుంచి 500 వరకు ఓపీ ఉంటోంది. ఆసుపత్రిలో చేరిన రోగుల సంఖ్య సోమవారం నాటికి 174కు చేరింది. సరిపడా పడకలు లేకపోవడంతో ఒక్కో దానిపై ఇద్దరు నుంచి ముగ్గురిని ఉంచి వైద్యం అందిస్తున్నారు. పీఎన్ బొడ్డవలస గురుకుల పాఠశాల విద్యార్థులు ముగ్గురు అనారోగ్యంతో బాధపడుతూ ఇక్కడకు రాగా.. వీరిలో కిరణ్ అనే విద్యార్థికి తీవ్ర కడుపు నొప్పి రావడంతో సెలైన్ పెట్టారు. పడక లేక చేతితోనే ఇలా పట్టుకున్నాడు. హెచ్‌డీఎఫ్ నిధులతో మంచాలు కొనుగోలు చేయాలని మంత్రి సంధ్యారాణి జిల్లా వైద్యాధికారులను ఆదేశించినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

చేతితో సెలైన్ పట్టుకుని బెడ్ కోసం చూస్తున్న విద్యార్థి కిరణ్

పుణ్యక్షేత్రాలకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక రైలు

విజయవాడ, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం భారత్ గౌరవ్ టూరిస్ట్ ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు ఐఆర్‌సీటీసీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. టికెట్ ధర ఒక్కొక్కరికీ స్లీపర్ తరగతిలో రూ.17 వేలు, థర్డ్ ఏసీలో రూ.26,400, సెకెండ్ ఏసీలో రూ.34,400 ఉంటుంది. వివరాలకు 92810 30714 నంబరును సంప్రదించాలని కోరారు.

గిరిజన రైతుల సంక్షేమానికి కృషి

అగ్రి క్లినిక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: గిరిజన రైతుల సంక్షేమానికి మరింత కృషి చేస్తున్నామని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్రి క్లినిక్‌ను ప్రారంభించి, మాట్లాడారు. దీని ద్వారా పంటల సాగు విధానాలు, సస్యరక్షణ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ప్రకృతి సేద్యం వంటి సమగ్ర సేవలు అందించే విధంగా సిబ్బంది పనిచేస్తారని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, నీటి సంరక్షణ అనుబంధ రంగాలను సమగ్రంగా అనుసంధానం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ సహకారంతో పీవీటీజీ పరిధి గిరిజన గ్రామాల్లో సమగ్ర వ్యవసాయ విధానాలను అమలు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పుర ప్రబంధకుడిగా ఆశిష్ కుమార్

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం మున్సిపాలిటీ ప్రబంధకుడిగా టి.ఆశిష్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. సాలూరు పురపాలక సంఘంలో రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన్ను డిప్యుటేషన్‌పై నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల విధులకు అంతరాయం కలగకుండా పురపాలక శాఖ ఈ నియామకాన్ని చేపట్టింది. ఇప్పటివరకు ఎస్‌జీఎస్‌డబ్ల్యూ ప్రబంధకుడు బి.ఈశ్వరరావు ఇన్‌ఛార్జిగా పై బాధ్యతలు నిర్వహించారు.

డిజిటల్ లైబ్రరీలు

సచివాలయాల్లో తూతూమంత్రంగా నిర్వహణ

- న్యూస్‌టుడే, బెలగాం

గ్రామీణ విద్యార్థులు, నిరుద్యోగులకు విజ్ఞానాన్ని అందించాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధంగా తయారు చేయాలనే ఉద్దేశంతో పల్లెల్లో డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఆశయం ఎంతో ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో అది కనిపించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో సచివాలయ భవనాల నిర్మాణం పూర్తయి, వినియోగంలో ఉన్నవాటికి మాత్రమే వీటిని మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని సచివాలయాలకు డిజిటల్ గ్రంథాలయాలు మంజూరు చేశారు. నిర్వహణను మాత్రం వదిలేశారు.



ఎప్పుడు తీసుకోవాలో తెలియక..

జిల్లాలోని సచివాలయాలకు గత ప్రభుత్వం భవనాలు మంజూరు చేసింది. బిల్లుల సమస్యతో చాలావరకు నిర్మాణాలు పూర్తికాలేదు. ఒకవేళ సచివాలయ భవనాలు అందుబాటులో ఉంటే ఒక గదిలో డిజిటల్ గ్రంథాలయాన్ని ఉంచారు. లేనివారు దగ్గర్లోని రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాల్లో ఉంచి తాళం వేసేస్తున్నారు. ఆ తాళం ఎవరి వద్ద ఉంటుందో.. పుస్తకాలు ఎప్పుడు తీసుకోవాలో తెలియని పరిస్థితి. సచివాలయాలు ఉదయం 10గంటలకు తెరుస్తారు. సాయంత్రం 5కు మూస్తారు. విద్యార్థులు చదువుకునేందుకు ఉదయం, సాయంత్రం అందుబాటులో ఉండాలి. ఇక్కడ ఆ సౌకర్యం లేక వినియోగించుకోవడం లేదు. అసలు పల్లెల్లో గ్రంథాలయాలు ఉన్నాయనే విషయం చాలామందికి తెలియదు.

కృష్ణపల్లి రైతు సేవా కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయం

వెళ్లినా.. ఏం లాభం?

ఒకవేళ వెళ్లినా అక్కడ పుస్తకాలు ఉండడం లేదు. మొక్కుబడిగా రెండు ఆధ్యాత్మిక పుస్తకాలు, రెండు మ్యాగజైన్లు ఉంటున్నాయి. కొన్ని సచివాలయాలకు అసలు వార్తా పత్రికలు కూడా రావడం లేదు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త పుస్తకాలు ఇవ్వకపోవడంతో సమస్య వస్తోంది. చదువుకోవడానికి బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మరుగుదొడ్డి వంటి సదుపాయం కూడా లేదు. కనీసం అంతర్జాలం, కంప్యూటర్లు కూడా అందుబాటులో ఉంచలేదు. ఏదో తూతూమంత్రంగా పెట్టారు తప్ప నిర్వహణ శూన్యం. ప్రస్తుతం ఉద్యోగాలకు ప్రకటనలు విడుదలవుతున్న నేపథ్యంలో పోటీ పరీక్షలకు తగిన పుస్తకాలు అందుబాటులో ఉంచి, గాడిలో పెడితే గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

దివ్యాంగుడి వద్దకు వచ్చి వినతి పరిశీలిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. సోమవారం పోలీసు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రిక్షా పుల్లర్ కాలనీలో ఉంటున్న దివ్యాంగుడు రామారావు వ్యక్తిగత సమస్యను ఎస్పీకి విన్నవించేందుకు వచ్చారు. కార్యాలయంలో ఉన్న ఎస్పీ ఆయన్ను చూసి బయటకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సంబంధిత పోలీసు స్టేషన్ అధికారికి సమస్యను వివరించి సమగ్ర దర్యాప్తు నిర్వహించి అంశాలు వాస్తవం అయితే చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు 15 ఫిర్యాదులు వచ్చాయి. భార్య, భర్తల గొడవలు, ఆస్తి తగాదాలు, అత్తింటివారి వేధింపులు, అధిక వడ్డీలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ సీఐ జీపీవీ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు నమోదుకు 6,672 దరఖాస్తులు

పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల ప్రకటన

జిల్లాలో ఇలా..

నియోజకవర్గం	వచ్చిన దరఖాస్తులు
పాలకొండ	1,568
కురుపాం	1,426
పార్వతీపురం	1,960
సాలూరు	1,718

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా ఓటు నమోదు కోరుతూ 6,672 దరఖాస్తులొచ్చాయి. వీటిని పరిశీలించి, అర్హులైతే ఓటరుగా నమోదు చేస్తారు. శని, ఆదివారాల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్వహించింది. ఇందులో భాగంగా బీఎల్‌వోలు కేంద్రాల వద్ద ఉండి, దరఖాస్తులను తీసుకున్నారు. సోమవారం నుంచి ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. ప్రస్తుతం పరిశీలనలో ఉన్నవాటిని అక్టోబరులో ప్రచురించే జాబితాలో చేర్చనున్నారు.

4,144 కేంద్రాల్లో..: జిల్లాలో పంచాయతీలకు ఎన్నికలు ఏ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించాలనే అంశాన్ని సోమవారం ప్రకటించారు. 4,144 కేంద్రాలను గుర్తించి, ప్రకటించినట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు.

(c) eenadu

3న పూల్ క్యాంపస్ డ్రైవ్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో సెప్టెంబరు 3న ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పూల్ క్యాంపస్ నియామకాలు జరుగుతాయని కళాశాల యాజమాన్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇంజినీరింగ్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ పూర్తిచేసిన వారు అర్హులని, ఇతర వివరాలకు 99267 17999, 99592 92427 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఉద్యోగ శిక్షణకు ఐటీఐ విద్యార్థులు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులు 62 మంది ఉద్యోగ శిక్షణకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసాచారి, ట్రైనింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణలో అనన్య కంపెనీ గ్రూపునకు చెందిన పలు సంస్థల్లో వీరికి మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు కంపెనీ సమకూర్చిన బస్సుల్లో విద్యార్థులను పంపించారు.

ఉద్యోగ శిక్షణకు హైదరాబాద్ వెళ్తున్న విద్యార్థులు

షట్టర్లు విరిగి.. గోడలు బీటలువారి

వేపాడ మండలానికి ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న ఆతవ ఛానల్ మరమ్మతులకు గురైంది. వర్షం నీరు ప్రవహించే మారిక గెడ్డకు అడ్డుగా.. వల్లంపూడి-ఆతవ గ్రామాల మధ్య ఆనకట్టగా బ్రిటిష్ కాలంలో దీన్ని నిర్మించారు. ఇక్కడి నుంచి ఆకులసీతంపేట, సింగరాయి, జగ్గయ్యపేట, అరిగిపాలెం, సోంపురం చెరువుల్లోకి నీటిని మళ్లిస్తున్నారు. ఛానల్‌కు అమర్చిన ఇనుప షట్టర్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయి. సింగరాయి కోమటి, ఊర, కిత్తన్న, దెబ్బన్న చెరువులకు, ధర్మసాగర్‌కు నీటిని మళ్లించే మదుములు తుప్పలతో పూడుకుపోయాయి. రిటర్నింగ్ వాల్స్‌కు బీటలు ఏర్పడ్డాయి. దీనిపై నీటిపారుదల శాఖ ఏఈ హేమకుమార్‌ను వివరణ కోరగా.. ఆతవ ఛానల్ మరమ్మతులకు ప్రతిపాదించామని, నిధులు మంజూరైతే పనులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, వేపాడ

తుప్పలతో పూడుకుపోయిన కల్వర్టు

మరమ్మతులకు గురైన ఆతవ ఛానల్ షట్టర్

మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం

లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న హోంమంత్రి, నాయకులు

డెంకాడ (భోగాపురం), న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేశ్‌కు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖ ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, భరత్, విజయనగరం తెదేపా పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురం చేరుకున్న లోకేశ్ రోడ్డు మార్గంలో విశాఖ వెళ్లారు.

Maharajah's College (Autonomous)
VIZIANAGARAM, ANDHRA PRADESH
Affiliated to Andhra University, Accredited by NAAC with B Grade,
Recognized by UGC under 2(f) and 12(B) Sections
Estd: 1879
Web: www.mracollegevzm.com Email: principalmrac@gmail.com
Contact No: 94916 00623

WALK-IN-INTERVIEW FOR FACULTY

All the eligible candidates are requested to attend the Walk-in-Interview for the following post with Original Certificates and one set of Xerox copies of qualification certificates with Aadhaar and PAN Cards on 07-09-2026 at 10.00 AM at MANSAS Office, Fort, Vizianagaram.

Designation	Specialisation	Eligibility
Assistant Professor	Microbiology/equivalent relevant Life Science discipline.	A minimum of 55% marks in Post-Graduation from a recognized university with CSIR/ICAR-NET/APSET/Ph.D.

Interested candidates can email their resume with relevant documents to principalmrac@gmail.com on or before 05-09-2026 and attend the Interview on 07-09-2026. Salary as per norms.
The management has the right to fill or not to fill the above posts and also to cancel the advertisement, if suitable applications are not available.

PRINCIPAL CORRESPONDENT

CAUTION NOTICE

The General Public is hereby informed that our client Ultra Corpotech Private Limited, a company incorporated under the Companies Act, 1956, having its registered office at Gat No. 854 to 863 and 776, Nighoje-Kuruli Road, Nighoje, Pune, Maharashtra-410 501 has entered into a Memorandum of Understanding dt. 11-08-2026 with M/s. Chaganti Developers, a partnership firm having its registered office, Pedawaltair, Visakhapatnam-530017, for acquisition of the plots more fully described in the Schedule hereunder, forming part of the approved layout "Punyagiri Township", L.P.No.47/2025/1167/VMRDA/DPMS, RERA No. P02300066406, situated at Srungavarapukota Mandal, Vizianagaram District, Andhra Pradesh. Pursuant to the said MOU, our client has already paid part of the advance consideration to the Developers towards the acquisition of the subject plots.

Therefore, the General Public are hereby called upon to submit any objections, claims, rights, or interests in respect of the above property directly to the undersigned in writing within **10 days** from the date of publication of this notice, along with original supporting documents. Failing such notification, it shall be presumed that the property is free from encumbrances, and our client shall proceed with the transaction under the aforesaid MOU. Thereafter, no claim or objection(s) shall bind our client or the property, and any person having a right or claim shall be deemed to have waived the same.

SCHEDULE OF PROPERTY

Total land admeasuring 3,325.64 Sq. Yds, comprised of Approved Plots bearing Nos. 1, 2, 14, 15, 16, 17, 29, 30, 31, 32, 46, 47, 48 and 49 forming part of the approved layout "Punyagiri Township" (L.P No.47/2025), situated at Survey No.48/1, Cheedipalem Village, Srungavarapukota Mandal, Vizianagaram District, Andhra Pradesh.

YNS LAW CHAMBERS
Y.N. SRINIVAS, Advocate & Spl. Public Prosecutor (Govt. of India)
Y. SRI LAKHSMI, Advocate
Flat No. 304 & 305, Sanjana Residency, Facor Layout, Waltair Uplands
Visakhapatnam. A.P. Ph. 0891-2764495, Mob. 9849664495

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

రైతేరాజు

పందిరిపై కాసుల పంట

సతివాడలో ఆశాజనకంగా బీర సాగు

భామిని, న్యూస్‌టుడే: సంప్రదాయ పంటల సాగుతో ఆరుగాలం శ్రమించినా ఏమీ మిగలకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. తనకున్న వ్యవసాయ భూమిని కూరగాయల సాగుకు వినియోగిస్తూ మంచి ఆదాయాన్ని గడిస్తున్నారు భామిని మండలం సతివాడ గ్రామానికి చెందిన దామోధర వైకుంఠరావు. ఎకరా విస్తీర్ణంలో ఆకు కూరలు, బెండతో పాటు పందిరి బీర సాగు చేస్తున్నారు. ఏడాది పొడవునా కూరగాయలు సాగు చేసి మెరుగైన దిగుబడి సాధిస్తూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు, సలహాల మేరకు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొంటున్నారు. వరితో పోల్చితే కూరగాయల సాగుకు తక్కువ ఖర్చు కావడమే కాకుండా మంచి ఆదాయం సమకూరుతుందని చెబుతున్నారు.

తెగుళ్లు - సస్యరక్షణ: బీరలో ఎక్కువగా బూజు, ఆకుమచ్చ తెగుళ్లు వ్యాపిస్తాయి. ఆకు అడుగు భాగంలో బూజు ఉండటంతో పాటు పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. వీటి నివారణకు బాగా పులిసిన మజ్జిగ, ఇంగువ ద్రావణంలో కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. ఆకుమచ్చ తెగులు వచ్చినప్పుడు ఆకులపై సన్నని గుండ్రని మచ్చలు ఏర్పడతాయి. దీన్ని అరికట్టేందుకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటిలో కలిపి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. వైరస్ వచ్చిందంటే ఆకులపై పసుపు రంగు చారలు ఏర్పడతాయి. ఐదు శాతం వేప కషాయం లేదా ఐదు శాతం వావిలాకు కషాయం లేదా నీమాస్త్రం పంటపై వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేస్తే వైరస్ తెగులు నశిస్తుంది.

ఖర్చు - రాబడి: 'పందిరి వేసేందుకు సిమెంట్ స్తంభాలు, ఇనుప తీగలు అల్లేందుకు ఉద్యాన శాఖ అధికారులు ఎకరాకు రూ.18,500లు చొప్పున ఆర్థిక సాయం చేశారు. వీటివల్ల అధిక దిగుబడితో పాటు నాణ్యమైన కాయలు వస్తాయి. ఇప్పటివరకు సుమారు 30 క్వింటాల వరకు విక్రయించాను. ప్రస్తుతం కేజీ ధర రూ.30 వరకు ఉంది. ఎకరానికి కూలీల ఖర్చు, విత్తనాలు, సేంద్రియ ఎరువులకు సుమారుగా రూ.15 వేల వరకు ఖర్చు అవుతుంది. ఈ సీజన్‌లో సుమారు రూ.75 వేల వరకు ఆదాయం వస్తుంది' అని వైకుంఠరావు తెలిపారు.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

ఖరీఫ్‌లో సాగవుతున్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుసెనగ, ఆయిల్ ఫామ్‌లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు వంటి సలహాలకు 88860 24050 నంబరును సంప్రదించాలని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త డా.అనంతవిహారి తెలిపారు.

భూసారం పెంచి.. సజీవంగా ఉంచి

కంపోస్టు పిట్

బొండపల్లి, న్యూస్‌టుడే: అధిక దిగుబడుల సాధనే ధ్యేయంగా సాగుతున్న ప్రస్తుత వ్యవసాయ పద్ధతులతో భూములు సారాన్ని కోల్పోయి నిర్జీవంగా మారుతున్నాయి. నాణ్యమైన దిగుబడులు కన్నా గుమ్మరించే రసాయనాలే పంటల్లో అధికంగా ఉంటున్నాయి. ఈ సమయంలో భూసారాన్ని పెంచి భూములను పరిరక్షించాలంటే సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి. సేంద్రియ ఎరువు అంటే కేవలం పశువుల పేడ మాత్రమే కాదు కలుపు మొక్కలు, చెరకు ఆకులు, వేరుశెనగ పొట్టు మొదలైనవి కుళ్లేలా చేసి కంపోస్టు తయారు చేసి సేంద్రియ ఎరువుగా వాడవచ్చు. పిల్లలకు తల్లి పాలు ఎలాంటివో నేలకు కంపోస్టు ఎరువు కూడా అలాంటిదే. పంటకు పుష్కలంగా కంపోస్టు ఎరువు వాడినట్లయితే రసాయనాలు లేని ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చునని చెబుతున్నారు బొండపల్లి మండల వ్యవసాయాధికారిణి ఆర్.రేఖ. కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని ఆమె తెలియజేశారు. ● కంపోస్టు ఎరువు కోసం ముందుగా 2 మీటర్ల వెడల్పు, 1 మీటరు లోతు ఉండేలా గుంతలు తవ్వుకోవాలి. ఒక్కో గుంతకు మధ్య 12 అడుగులు స్థలం వదిలినట్లయితే తిరిగి ఆ ఎరువు తీసుకునేందుకు అనుకూలంగా ఉంటుంది. ● సేకరించిన వ్యర్థాలను గుంతలో ఒక అడుగు మందము వరకు వేసి పేడ నీరు లేదా పశువుల మూత్రంతో పూర్తిగా తడిచేటట్లు చూడాలి. దీనిపై బూడిద లేదా సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. మూడు నెలల తర్వాత ఎరువు బయటకు తీసి శంఖం ఆకారంలో పోసి ఆ తర్వాత పొలంలో చల్లుకోవాలి. ● కంపోస్టు ఎరువును భూమిలో వేసి కలియ దున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. నేల గుల్లబారి నీటిని ఎక్కువగా నిల్వ చేసుకొంటుంది. తద్వారా భూమిలోకి మొక్క వేళ్లు బాగా వ్యాప్తి చెంది సూక్ష్మ పోషకాలను పీల్చుకుంటాయి. ● కంపోస్టు ఎరువు వేసి పండించిన కూరగాయలు, పండ్లు రుచిగా ఉండటంతో పాటు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.

కూరగాయల సాగులో ఆదాయం..!

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారించి, సస్యరక్షణ చర్యలు చేపడితే ఆదాయం పొందవచ్చునని విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **డా.తేజేశ్వరరావు** తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న: కాలీఫ్లవర్ మొక్కల్లో బూడిద రంగు మచ్చలు వస్తే ఏమి చేయాలి?
– కె.తిరుపతి, ఆరికతోట

సమాధానం: వీటి నివారణకు లీటరు నీటిలో బ్లైటెక్స్ 3 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. నాటిన 30, 60, 90వ రోజుల్లో ఎకరాకు 40 కిలోల పొటాష్, 30 కిలోల యూరియా చొప్పున వేయాలి.

ప్రశ్న: బెండలో కాయతొలుచు పురుగు సోకుతోంది. ఏ మందులు వాడాలి?
– సురేష్‌కుమార్, కల్లికోట

సమాధానం: ఈ తెగులు నివారణకు లీటరు నీటిలో క్వినాల్‌ఫాస్ 0.05 శాతం మందును కలిపి పిచికారీ చేయాలి.

తెల్ల బంగారానికి తెగుళ్ల బెడద

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: తెల్ల బంగారానికి ఇటీవల పురుగులు ఆశించి పైరు ఎదుగుదల, దిగుబడిని దెబ్బతీస్తున్నాయి. పత్తిలో రసం పీల్చే పురుగులు ఆకుల అడుగు భాగంలో గుడ్లు పెడతాయి. ఈ పురుగులు రసం పీల్చడంతో ఆకులన్నీ ఎండిపోతాయి. పంటలో పేనుబంక ఆశించిన మొక్కలు 10 నుంచి 20 శాతం ఉన్నా, పచ్చ, తెల్లదోమలు ఆకుపై రెండు నుంచి ఆరు కనిపించినా, తామర పురుగులు మొక్కకు 10 ఉన్నట్లయితే తగిన యాజమాన్యం చర్యలు చేపట్టాలని రస్తాకుంటుబాయి కేవీకే సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా.జి.అమృతవీణ సూచించారు. వీటి నివారణకు ఇమిడాక్లోరోపిడ్ 17.9 ఎస్ఎల్ 0.4 మి.లీ లేదా ఎసిటామిప్రైడ్ 20 ఎస్‌పీ 0.2 గ్రాములు లేదా థయోమిథాక్సమ్ 25 డబ్ల్యూజీ 0.2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

పరుగు పెట్టారు.. పతకం పట్టారు

● అమరావతి ఛాంపియన్‌షిప్‌లో అమ్మాయిల సత్తా

న్యూస్‌టుడే– విజయనగరం బాబామెట్ట

అమ్మాయిలు ఆటల్లో సత్తాచాటుతున్నారు. అబ్బాయిలకు తక్కువేంకాదని నిరూపిస్తున్నారు. పోటీ ఏదైనా.. జరిగేది ఎక్కడైనా.. వెనకడుగు వేయడంలేదు. ఉన్నత చదువులు చదువుతూనే క్రీడల్లో ప్రతిభ కనబర్చుతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాల పంట పండిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో 4X100 రిలే పరుగులో రజతం కైవసం చేసుకున్నారు. జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారు.

యశోద మెరుపు..

డెంకాడ మండలం బేతనాపల్లికి చెందిన యశోద ఎంఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. తల్లిదండ్రులు రాధ, ఆదినారాయణ వ్యవసాయ పనులు చేస్తుంటారు. యశోద పరుగు పోటీల్లో సత్తాచాటుతోంది. ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడల్లో ఏయూ తరఫున హాజరైంది. గతంలో అండర్-19 స్కూల్‌గేమ్స్ పోటీల్లో కర్నూలు, ఏలూరు తదితర ప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రెండు బంగారు, రెండు రజత పతకాలు సాధించింది.

అథ్లెటిక్స్‌లో రాణింపు..

పార్వతీపురం మన్యం జిల్లా దుగ్గి గ్రామానికి చెందిన **శరణ్య** పార్వతీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతోంది. చిన్నతనం నుంచి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతూ రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో సుమారు 9 పతకాలు కైవసం చేసుకుంది. తల్లిదండ్రులు నాగమణి, నాగరాజు వ్యవసాయ కూలీలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. పాఠశాలస్థాయి నుంచి ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది.

బంగారు పతకాల నీలిమ..

సంతకవిటి మండలం మందరాడకు చెందిన నీలిమ విజయనగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతోంది. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తోంది. గతంలో రాష్ట్రస్థాయిలో అండర్- 14, 20 కేటగిరీల్లో బంగారు పతకాలు సాధించి.. మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి క్రీడల్లో ప్రతిభ చూపింది.

తండ్రి పోత్సాహం..

విజయనగరం మండలం కొత్త ధర్మపురికి చెందిన **జి.బిందుమాధవి** చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడో ఏడాది బీటెక్ చదువుతోంది. తండ్రి అప్పలరాజు ఆటో నడుపుతూ.. చిన్నతనం నుంచే ఆటల్లో ప్రోత్సహించారు. ఈమె ఇటీవల తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్‌లో రిలే పరుగు, 800 మీటర్లు, 3 కిలోమీటర్ల పరుగులో పాల్గొని పతకాలు సాధించింది. రెండుసార్లు బెంగళూరు, బాపట్లలో జరిగిన జాతీయస్థాయి పోటీలకు హాజరైంది.

జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు

శ్రీనివాసరావును అభినందిస్తున్న కలెక్టర్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం (పీఎంఎఫ్‌ఎంఈ) అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. దీనికి కృషిచేస్తున్న డీఆర్పీ(జిల్లా రిసోర్స్ పర్సన్) నెయ్యిగాపుల శ్రీనివాసరావు జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఇటీవల దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీనివాసరావును కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అభినందించారు. జిల్లాలో ఆహారశుద్ధి రంగం విస్తరణ, పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె.చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆదిభట్ల జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

విజయనగరం ఉడాకాలనీ, కంటోన్మెంట్: ప్రపంచవ్యాప్తంగా తన హరికథతో తెలుగు పాట.. మాటకు పేరు తెచ్చిన మహోన్నత వ్యక్తి ఆదిభట్ల నారాయణదాసు అని.. ఆయన జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. ఆదిభట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని నారాయణదాసు స్వగృహంలో ఆయన జయంతి ఉత్సవాన్ని సోమవారం ప్రారంభించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ తెలుగు కళ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఆదిభట్ల నారాయణదాసు చెరగని ముద్ర వేశారని ఫౌండేషన్ అధ్యక్షుడు ఆనంద నారాయణదాసు అన్నారు. ఆదిభట్ల గృహంలో 162వ జయంతి నిర్వహించారు. హరికథ భాగవతార్ ఎతిరాజ్ భాగవతార్, రవిని సత్కరించారు.

ఉరేసుకుని యువతి బలవన్మరణం

విజయనగరం అయ్యన్నపేట: ఉరేసుకొని యువతి బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమవారం నగరంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. పువ్వాడ పాఠశాల సమీపంలోని ఓ అపార్టుమెంట్‌లో ఓ వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. బంగారం పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి చిన్న కుమార్తె (21) ఇంజినీరింగ్ మూడో ఏడాది చదువుతోంది. ఏం జరిగిందో తెలియదుగానీ సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులకు సమాచారం అందడంతో మృతదేహాన్ని మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితుల నుంచి ఎటువంటి ఫిర్యాదు అందకపోవడంతో కేసు నమోదు చేయలేదని రెండో పట్టణ సీఐ టి.శ్రీనివాసరావు వెల్లడించారు. వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

డెంకాడ: పెదతాడివాడ పంచాయతీ ఊడికలపేట కాలనీలో నివాసముంటున్న సిరిగిడి జనార్దన్(53) కొన్నేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది గత నెల 25న విష ద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం అతన్ని కుటుంబ సభ్యులు విజయనగరంలోని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా ఏఎస్సై రాజ్యలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

25.75 ఎకరాలు.. రూ.9.15 కోట్లు

● ఎంఎస్ఎంఈ పార్కుకు భూముల స్వాధీనానికి ఉత్తర్వులు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం కాపుశంభాంలో ప్రతిపాదిత ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో కీలక దశ పూర్తయింది. గుర్తించిన 25.75 ఎకరాల అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతిస్తూ కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాపుశంభాం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 1-1పీ, 1/3, 1/4లోని భూమిని సేకరిస్తున్నారు. ఈ మొత్తం భూమి, అందులో ఉన్న చెట్లకు సంబంధించి మొత్తం రూ.9.15 కోట్లు పరిహారం చెల్లించేందుకు ఏపీఐఐసీ నిధులు మంజూరు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రూ.26.60 లక్షల చొప్పున పరిహారం

పార్కు కోసం గుర్తించిన అసైన్డ్ భూములకు ఎకరాకు రూ.26.60 లక్షల చొప్పున పరిహారం లెక్కించారు. దీనికి అదనంగా ఆయా భూముల్లోని చెట్లకు పరిహారం కలిపి 12 మందికి చెల్లించనున్నారు. నిబంధనల ప్రకారం పరిహారం చెల్లింపులు పూర్తయిన తర్వాత భూములను స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయని గరివిడి తహసీల్దార్ సీహెచ్ బంగార్రాజు తెలిపారు. స్వాధీనం చేసుకుని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు అప్పగిస్తామని చెప్పారు.

ఫుట్‌బాల్ పోటీల్లో తృతీయ స్థానం

జ్ఞాపిక అందుకుంటున్న విజయనగరం జట్టు

మైలవరం, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల కేంద్రంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ఆట స్థలంలో రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురుషుల ఫుట్‌బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మూడో స్థానం కోసం జరిగిన పోరులో విజయనగరం 4-2తో తూర్పు గోదావరిపై గెలిచింది.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఉద్యోగాలకు ఎంపికైన వారితో కంపెనీల ప్రతినిధులు, అధ్యాపకులు

సాలూరు, న్యూస్‌టుడే: డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తయ్యేలోగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న మెగా జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ విష్ణుమూర్తి సూచించారు. సోమవారం కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 202 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 15 కంపెనీల ప్రతినిధులు హాజరై, 101 మందిని ఎంపిక చేశారు. వీరికి నియామకపత్రాలు అందజేశారు. జిల్లా ఉపాధి అధికారి సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

మా ప్రైవేట్‌ఫైనాన్స్‌ద్వారా తక్కువ వడ్డీకి పొలాలు స్థలాలు ఇళ్ల ప్లాట్లు ఫ్యాక్టరీస్ స్కూలు/కాలేజిలు స్థిరాస్తులపై లోన్స్/టేకోవర్‌లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్ కలదు. (బ్యాంక్‌లోన్స్ ఉన్నా ఇవ్వబడును) నోబ్రోకర్/నోసివిల్ వైజాగ్. 7075368585.

REAL ESTATE

FLAT FOR SALE

East facing 1000sft flats for sale at Dharmapuri Road, vzm offer price: 23 lakhs. contact: 9440158567

1030 Sft. 2 BHK, S/F, 1st floor (203), Lakshmi Ganapati Housing Complex, Sainadh Colony, VZM ✆ 9000708930.

రెడీ టు ఆక్యుపై, పాల్‌నగర్‌లో 2BHK E/F, 1350Sft కుమిలిరోడ్‌లో 950Sft 2BHK అన్నివసతులతో అమ్మకం. ✆ 7989326965, 8142903150

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE

Vuda colony 63 sq.yds S/F Site for sale and 1150 sft E/F. flat for sale at Ayyakoneru, South gattu. Ph: 9440158567

Vizianagaram to 5 KM Towards Gantyada NH5 16E Road Facing 1000 & 1200 Sq. Yds Land for Sale. Contact : 9494310313.

COMMERCIAL SPACE FOR SALE

పూల్ బాగ్ మెయిన్ రోడ్డును ఆనుకొని నిర్మించనున్న1600sft & 3000sft E/S corner కమర్షియల్ ప్రాపర్టీ అమ్మకమునకు కలదు. ✆ 9859161999

SHOP FOR SALE

VZM టౌన్ కాంబోవీధి, పట్నాయక్ హాస్పిటల్ రోడ్డు, బాలాజీ మార్కెట్ 3రోడ్లు జం|| పొ||37x31వె||, 2షాపులు, ఇల్లు అమ్మకానికి. ✆ 9492444480, 9441416839

PROPERTY FOR SALE

విజయనగరం సిటీ పరిధిలో ప్రైమ్ లొకాలిటీలో మేము నిర్మించబోవుచున్న కమర్షియల్ మరియు సెమీ కమర్షియల్ అపార్ట్‌మెంట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేసేవారు కావలెను. తగిన సెక్యూరిటీ మరియు ప్రాఫిట్ ఇవ్వగలము ఫోన్: 9440158567.

TO LET

COMMERCIAL

Commercial space for rent at Ring Road beside PSR School, Vizianagaram. contact: 7995588192

JOBS

Sales Executives(M), Computer Operator (M or F) Good salary and Incentives for a new showroom at Dasannapeta. C:9603849183.

సర్వీస్ మెకానిక్స్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టూ వీలర్ షోరూం టెన్త్ to డిగ్రీ జీతం: 14,000 వరకు కోనాడ జం|| పూసపాటిరేగ, VZM ✆ 9392542348

పైడి భీమవరం - వైజాగ్ -hydలో BSc & MSc కెమిస్ట్రీ, Mఫార్మసీ, Dph, Bph, డిప్లొమా, బీటెక్, ITI సూపర్‌వైజర్స్ జీ: 18K-25K. ✆ 88863 65167

ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, బ్యాంక్, రైల్వే ఇతర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఉచిత శిక్షణ, ఉచిత హాస్టల్ ముందుగా ఎటువంటి ఫీజు లేదు, అర్హతః 10th- డిగ్రీ, క్రిష్టియన్ డిఫెన్స్ అకాడమి, వైజాగ్. Ph: 9121232329.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, పైడిభీమవరం, తగరపువలసలో పనిచేయుటకు సెక్యూరిటీ స్టాఫ్, జీతం: 20,000/- to 30,000/- రూమ్, భోజనం కలదు. ✆ 6300071128.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

పుడిక తీశారు.. పైపులున్నాయని మరిచారు

పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ప్రధాన రహదారిలో మురుగు నిలిచిపోయి రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి కాలువ పూడికతో నిండిపోవడంతో ఇటీవల పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఆ సమయంలో రక్షిత నీటి పైపులు ధ్వంసమయ్యాయి. దీంతో వాటి నుంచి నీరు లీకై రహదారిపై పారుతోంది. దీనిపై కమిషనర్ పీవీ నూకరాజు వివరణ కోరగా.. సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

రహదారి కోత.. నిత్యం అవస్థ

వంతరాం నుంచి గంగాడ వెళ్లే మార్గంలో కొండ దాటిన తరువాత పూర్తిగా కోతకు గురైంది. ద్విచక్ర వాహనాలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. దీనికితోడు మలుపులు కూడా ఉండటంతో సమస్య ఏర్పడుతోంది. జేఈ నాగభూషణరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, బలిజిపేట

తాగునీటికి కటకట

జియ్యమ్మవలసలో వారం రోజులుగా కుళాయిల నుంచి నీరు సక్రమంగా రాక స్థానికులు అవస్థలు పడుతున్నారు. గ్రామానికి బొమ్మిక వద్ద గెడ్డ ఇన్‌ఫిల్టర్ నుంచి రక్షిత నీరు అందించాల్సి ఉంది. కానీ బొమ్మిక వద్ద నీరు వెళ్లే పైపులైనులో ఏదో సమస్య ఏర్పడి ట్యాంకులోకి రావడం లేదు. దీంతో ప్రధాన వీధి, బస్టాండ్, ఘటాల వీధి, ఎంఆర్‌వో ఆఫీసు కాలనీ, గదబ, పోస్టాఫీసు వీధులు తదితర చోట్ల నీరు లేక చేతి పంపులను ఆశ్రయిస్తున్నారు. మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భరత్‌చంద్ర చెప్పారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

అవస్థలు ఎప్పుడు తీరేది?

పాచిపెంట మండలంలోని పనుకువలసలో సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో రూ.35 లక్షలతో పనులు ప్రారంభించారు. రూ.26 లక్షలు ఖర్చు చేసి స్లాబ్ వరకు పూర్తి చేశారు. ప్రస్తుతం గ్రామ సచివాలయం గిడ్డంగిలో అవస్థల నడుమ నిర్వహిస్తున్నారు. సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను జేఈ ఫరూక్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

పడితే అంతే..!

కొత్తూరు గ్రామంలోని ప్రధాన వీధి సమీప రామ మందిరం వెనుకవైపు మూడు కూడళ్ల రహదారిపై ఎక్కడికక్కడ గోతులు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, పిల్లలు, పశువులు పడిపోయిన సంఘటనలు లేకపోలేదు. సంబంధిత అధికారులు పట్టించుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. మండల పంచాయతీ విస్తరణ అధికారి లెంక గోపాలరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? వెంకంపేట పంచాయతీ వసుంధరా నగర్ సప్తారామం ఎదురుగా ప్రధాన మార్గంలో చెట్టు వంగిపోయి, ప్రమాదకరంగా ఉంది. - **శేఖర్, వసుంధరా నగర్** ● పరిశీలించి, తొలగిస్తాం. - **అప్పాజీ, డీఈఈ, ర.భ శాఖ** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? బలిజిపేట మండల కేంద్రంలోని మెట్టవీధికి తరచూ తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. - **స్థానికులు** ● పరిశీలించి, తదుపరి చర్యలు చేపడతాం. - **శేఖర్, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, బలిజిపేట

? మరిపివలస ఎస్సీ కాలనీ ప్రధాన కూడళ్లలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళ చీకట్లు అలముకుంటున్నాయి. - **రామారావు** ● కొత్త దీపాలు ఏర్పాటు చేస్తాం. - **మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, సీతానగరం

చేతిపంపు బాగు

స్పందనకు వందనం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సూడిగాం పంచాయతీ ఉక్కడివలస కాలనీలో గొట్టపుబావిని బాగుచేశారు. ఇక్కడ కుళాయి నీరు రాక, గొట్టపుబావి పనిచేయక ప్రజల ఇబ్బందులపై 'ఈనాడు'లో వచ్చిన వార్తకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బసవ రాజు స్పందించారు. మండల మెకానిక్‌లు బాగు చేశారు.

సేవలే సంతృప్తినిస్తాయి

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు అందించే సేవలే సంతృప్తినిస్తాయని ఇన్‌ఛార్జి కమిషనరు టి.అశోక్ అన్నారు. సోమవారం పుర కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేసిన ఏఈ ఎన్.సన్యాసిరావుని సత్కరించారు. ప్రబంధకుడు బి.ఈశ్వరరావు, పారిశుద్ధ్య అధికారి పకీరురాజు, ఆర్ఐ వినయ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కొత్త ఇల్లు కట్టలేక.. పాతింట్లో ఉండలేక

● కలెక్టర్‌కు నిర్వాసితుల విన్నపం ● పీజీఆర్ఎస్‌కు 105 అర్జీలు

తరాలుగా తాము సాగుచేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలని పార్వతీపురం మండలం గోపాలపురానికి చెందిన దళిత కుటుంబాలు కలెక్టర్ ప్రభాకరరెడ్డికి విన్నవించాయి. సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 105 వినతులు రాగా, ఇందులో 71 సాధారణ, 34 రెవెన్యూపరమైన సమస్యలపై వచ్చాయి. రెవెన్యూ క్లినిక్కులో డీఆర్వో హేమలత, ఎస్‌డీసీ వెంకటరమణ వినతులు స్వీకరించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

ఏయే సమస్యలంటే..

● గరుగుబిల్లి మండలం నందివానివలసను నిర్వాసిత గ్రామంగా గుర్తించారని, అప్పటి నుంచి ఇక్కడ ఇళ్ల మంజూరులు లేవని ఆ గ్రామానికి చెందిన 70 మంది దళిత కుటుంబాలు అర్జీ సమర్పించాయి. నివసిస్తున్న ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, ఒక్కొక్కటీ కూలిపోతున్న నేపథ్యంతో తమకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ● గోపాలపురానికి చెందిన 30 వరకు దళిత కుటుంబాలు గ్రామంలో అందుబాటులో ఉన్న భూమిని తరతరాలుగా సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారు. వాటికి ఎటువంటి పత్రాలు లేవని, తమకు హక్కులు కల్పించాలని పలుసార్లు కోరామని చెప్పారు. ఇప్పుడు వాటిని చెరువులుగా పేర్కొంటూ ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, తమ జీవనానికి ఇబ్బందికరంగా మారుతుందని ఫిర్యాదు చేశారు. తమకు హక్కు కల్పించాలని కోరారు. ● గరుగుబిల్లి గ్రామానికి చెందిన కలిశెట్టి పార్వతి సాంఘిక సంక్షేమ గురుకులంలో వంట మనిషిగా పనిచేశారు. ఆరోగ్య కారణాల నేపథ్యంలో మానేశారు. ఇప్పుడు ఆమె పేరు సీఎఫ్ఎంఎస్‌లో నమోదై ఉండిపోయింది. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగిగా ఆన్‌లైన్‌లో ఉన్నారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆటంకంగా మారిందని, సీఎఫ్ఎంఎస్‌లో తన పేరును తొలగించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ● జిల్లాలో 20 వరకు గిరిజన మత్స్యకార సంఘాలు ఉన్నాయని, చేపల పెంపకానికి వీలుగా చేప పిల్లలు పంపిణీ చేయాలని కోరారు. అలాగే గతంలో ఇచ్చిన పరికరాలు, వలలు పాడయ్యాయని, వాటి స్థానంలో కొత్తవి ఇవ్వాలని కోరారు. ● కొమరాడ మండలం కెమిశిలలో ఉన్న తమ భూములను తమ పేరిట రికార్డుల్లో నమోదు చేయాలని పి.దుర్గాప్రసాద్ విన్నవించారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి, ఎస్‌డీసీ ధర్మరాజు

ప్రతికూల వార్తలపై స్పందించండి

వార్తా పత్రికల్లో, మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై అన్ని ప్రభుత్వ శాఖలు స్పందించి, వివరణలు, ఖండనలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఏయే శాఖలపై ఎన్ని ప్రతికూల వార్తలు వచ్చాయనే అంశాన్ని జిల్లా అధికారుల ముందుంచారు.

ఐటీడీఏకు 30 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 30 వినతులు వచ్చాయి. గిరిజనుల నుంచి సహాయ ప్రాజెక్ట్ అధికారి (ఏపీవో) జి.చిన్నబాబు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, డీడీ కార్యాలయ పర్యవేక్షకుడు అప్పారావు తదితరులు ఉన్నారు.

మూడు చక్రాల వాహనం మంజూరు చేయండి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో గాయపడ్డ తన కుడి కాలు పూర్తిగా పనిచేయడం లేదని, మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని ఎల్విన్‌పేటకు చెందిన దండాసి అనే వ్యక్తి ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని సోమవారం కోరారు. ఆమె వినతిని పరిశీలించి, మంజూరుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గుమ్మలక్ష్మీపురంలో వినతులు స్వీకరించారు. రహదారులు, తాగునీరు, ఇళ్లు, పింఛన్ల కోసం పలువురు వినతులు అందించారు. ప్రజలకు వివరించాలి: కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని విప్ జగదీశ్వరి అన్నారు. ఈ మేరకు నాయకులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి పద్మావతి, మండల కన్వీనర్లు నరేష్, అప్పలస్వామి, నాయకులు ఉన్నారు.

బాధితుడి వినతిని పరిశీలిస్తున్న విప్ జగదీశ్వరి

క్రమబద్ధీకరించాలని నిరసన

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ప్రాంతీయాసుపత్రి వద్ద సోమవారం ఏపీవీపీ ఉద్యోగులు(ఒప్పంద ఉద్యోగులు) తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.. ఏడేళ్లుగా పనిచేస్తున్న తమకు హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. స్టాఫ్‌నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ✦ **గుమ్మలక్ష్మీపురం:** ఒప్పంద ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నల్ల రిబ్బన్లతో భద్రగిరి సామాజిక ఆసుపత్రి ఆవరణలో శాంతియుత నిరసన తెలియజేశారు.

నినాదాలు చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు

కనీస వేతనం ఇవ్వాలని డిమాండు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘ నాయకులు ఇందిరా, శాంతికుమారి డిమాండు చేశారు. సోమవారం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసన తెలిపారు. వీరికి సిటు నాయకులు మద్దతు పలికారు. హైస్కూల్‌లో పనిభారం ఎక్కువగా ఉందని, అదనంగా ఒకర్ని నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిటు అధ్యక్ష, కార్యదర్శులు రమణారావు, మన్మథరావు, బీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ఖాళీ చేయమంటున్నారు సార్..: పార్వతీపురం మండలంలోని కొత్తవలస గ్రామ సమీపంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన గిరిజనులను ఖాళీ చేయాలని రెవెన్యూ యంత్రాంగం నోటీసులు ఇచ్చిందని గిరిజన సంఘ నాయకుడు రాము అన్నారు. కలెక్టరేట్ వద్ద గిరిజనులతో కలిసి నిరసన తెలిపారు. 2010లో ఒక వ్యక్తి నుంచి కొంత స్థలాన్ని 12 మంది గిరిజనులు కలిసి కొనుగోలు చేశారని, ఇప్పుడు వారి పిల్లలు వచ్చి ఖాళీ చేయమని చెబుతున్నట్లు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

ఉద్యోగులకు న్యాయం చేయండి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి, ప్రభుత్వ విధానాలకి ఉద్యోగులు విరుద్ధం కాదని ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర సంఘ కార్యదర్శి డి.జి.ప్రసాద్, జిల్లా ఛైర్మన్ జి.శ్రీరామ్మూర్తి అన్నారు. సోమవారం కలెక్టరేట్ వద్ద విలేకర్లతో మాట్లాడారు. 5 డీఏలు బకాయి ఉన్నాయని, ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఆరోగ్య కార్డులు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆర్టీసీలో విద్యుత్తు బస్సులను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. మంగళవారం నుంచి శనివారం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. 'సీఎం సార్.. మా డబ్బులు మాకివ్వండి' అనే నినాదంతో సెల్‌ఫోన్ డీపీల ద్వారా నిరసన చేపడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ ప్రభాకరరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు.

కలెక్టరేట్ వద్ద ఏపీజేఏసీ నాయకులు, ప్రతినిధులు

ప్రభుత్వ ప్రోత్సాహకాలతో అభివృద్ధి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం గిరిజన రైతాంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలుసుకుని, వాటితో అభివృద్ధి సాధించాలని డివిజన్ ఉద్యానశాఖ అధికారిణి గిరిజ కోరారు. సోమవారం పార్వతీపురం మండలంలోని రావికోన పంచాయతీలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఉమాదేవితో కలిసి రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. జీడి తోటల్లో అనాస అంతర పంట సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ అవకాశాలను వివరించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, సాగు చర్యలపై అవగాహన కల్పించారు. నిర్వాహక సంస్థ జనప్రగతి ప్రతినిధి ప్రసాదు, మాజీ సర్పంచి రామస్వామి, మహిళలు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఏ రంగంలో అయినా వ్యక్తులు అందించిన సేవలతోనే శాశ్వత గుర్తింపు దక్కుతుందని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. సోమవారం ఉద్యోగ విరమణ చేసిన ఎస్సై మణిబాబు దంపతులను సత్కరించారు. ఎన్నో త్యాగాలు చేసి సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు విలువైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, ఎస్బీ సీఐ రమణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు. ✦ **పాచిపెంట:** పాచిపెంట ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పి.కొండలరావు దంపతులను సిబ్బంది సత్కరించారు. ఏటీడబ్ల్యూ కృష్ణవేణి, ఎంఈవోలు సత్యనారాయణ, సతీశ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఆగి ఉన్న ఆటోను ఢీకొన్న కారు

నలుగురికి గాయాలు

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలం మరిపివలస వద్ద ఆగి ఉన్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరు స్వల్ప గాయాలపాలయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిడగల్లు గ్రామానికి చెందిన సిగడాపు శంకరరావు, బర్ల గౌరునాయుడు, ఎం.లక్ష్ముంనాయుడు, జక్కు ప్రసాద్ జిల్లా ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకునేందుకు సోమవారం ఆటోలో వెళ్లారు. చికిత్స పూర్తి చేసుకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మరిపివలస వద్ద ఆటోను ఆపారు. అదే సమయంలో విశాఖపట్నం నుంచి పార్వతీపురం వస్తున్న కారు ఢీకొనడంతో గౌరునాయుడు, శంకరరావు భార్య చిన్నమ్మలు తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించగా, గౌరునాయుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో విజయనగరం తరలించారు. ఎస్సై హేమలత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు టైరు కాలిపై నుంచి వెళ్లి..

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: బస్సు దిగుతున్న సమయంలో విద్యార్థి కాలిపై నుంచి వెనుక టైరు వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం కురుపాం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గుమ్మలక్ష్మీపురం నుంచి కురుపాం ఆదర్శ పాఠశాలకు బస్సులో వస్తున్న 6వ తరగతి విద్యార్థి డి.మహేష్ ఎంపీడీవో కూడలి వద్ద బస్సు దిగాడు. వెంటనే బస్సు కదిలింది. వెనుక టైరు విద్యార్థి కాళ్లపై వెళ్లడంతో ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు కురుపాం సీహెచ్‌సీకి తరలించారు.

గుండెపోటుతో సర్వేయర్ మృతి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గుండెపోటుతో సర్వేయర్ మృతిచెందిన ఘటన సోమవారం కురుపాం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మొండెంఖల్లు గ్రామానికి చెందిన గౌడు.మన్మథరావు (43) ఇంటి వద్ద ఒక్కసారిగా అస్వస్థతకు గురై గుండెపోటు వచ్చింది. ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మృతిచెందారు. ఈయన గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుఖల్లు సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మన్మథరావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల తోటి ఉద్యోగులు, గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కేఆర్ఎన్‌వలసకు చెందిన కో-ఆప్షన్ సభ్యుడు షేక్ యాసిన్ జులై 22న అకాల మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని తెదేపా నాయకులు సేవాభావంతో రూ.20 వేలు ఆర్థిక సాయం అందించినట్లు పార్టీ మండల కన్వీనరు ఎం.నారాయణస్వామి తెలిపారు. కె.బలరాంనాయుడు, కార్యకర్తలతో కలిసి నగదు అందించామన్నారు.

స్థానిక ఎన్నికలకు.. సన్నద్ధం

పూర్తయిన వార్డులు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు

పాలకొండ, గ్రామీణం, సాలూరు, పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనుగుణంగా స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో కసరత్తు ప్రారంభించారు. వార్డుల సంఖ్య పెరగడంతో పోలింగ్ కేంద్రాల సంఖ్య కూడా పెరిగింది.

ఇదీ పరిస్థితి

పాలకొండ నగర పంచాయతీలో ఇప్పటి వరకు 20 వార్డులు ఉండగా.. ప్రభుత్వం ఈ సంఖ్యను 28కి పెంచింది. పెరిగిన ఎనిమిది వార్డులకు తగ్గట్టుగా పోలింగ్ కేంద్రాలను కూడా సిద్ధం చేస్తున్నారు. గతంలో పట్టణంలో 21 పోలింగ్ కేంద్రాలు ఉండేవి.. వాటి సంఖ్య ఇప్పుడు 33కు చేరింది. ❖ సాలూరు మున్సిపాలిటీలో గతంలో 29 వార్డులు ఉండేవి.. తాజాగా మూడు పెంచడంతో వాటి సంఖ్య 31కు చేరింది. 40 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. 45కు పెంచారు. ❖ పార్వతీపురం పురపాలికలో 30 వార్డులు ఉండేవి. వాటి సంఖ్య 36కు చేరింది. కొత్తగా 15 పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో వాటి సంఖ్య 32 నుంచి 47కు చేరింది.

సాలూరులో కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రం

15 వరకు గడువు

జిల్లాలోని పట్టణాల్లో ఈనెల 15వ తేదీ నాటికి కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతోపాటు ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు కొత్త పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేశారు. ఓటర్ల పోలింగ్ మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు.

కేంద్రాలు గుర్తించాం

ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు కొత్త పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. పాలకొండలో 33 నూతనంగా ఏర్పాటు చేయనున్నాం. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు అవసరమైన చర్యలు చేపడతాం.
– పీవీ నూకరాజు, కమిషనర్, పాలకొండ

సంస్కృత పండితుడికి సన్మానం

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంస్కృత ఉపాధ్యాయుడు బౌరౌతు శంకరరావును సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఫిన్‌లాండ్‌లోని విద్యా విధానాన్ని రెండువారాల పాటు అధ్యయనం చేసి వచ్చిన ఆయన్ను సత్కరించారు. శంకరరావు అక్కడ పరిశీలించిన విషయాలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో పంచుకున్నారు.

20 డ్రమ్ముల అందజేత

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోని మాతుమూరు గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఎంసీ ఛైర్మన్ ఎం.సూర్యనారాయణ తన సొంత నిధులతో 20 డ్రమ్ములను కిరాణా దుకాణదారులకు అందజేశారు. రోడ్లు, కాలువల్లో వ్యర్థాలు వేయొద్దన్నారు. ఎంపీడీవో పాత్రో తదితరులు ఉన్నారు.

మహిళలకు అవగాహన

సీతంపేట, న్యూస్‌టుడే: కుటుంబ ఆదాయాన్ని పెంచుకునేందుకు మహిళలు తమకు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని వెలుగు అసోసియేషన్ ప్రతినిధి దాసునాయుడు అన్నారు. సీతంపేట మండలం దిబ్బగూడలో సోమవారం మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులకు ఆర్థిక అవగాహన, జీవనోపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశుపోషణ, కూరగాయలు, పండ్ల తోటల పెంపకం, చిన్న తరహా వ్యాపారాలు చేయడంతో ఆదాయం పొందొచ్చన్నారు. ప్రాజెక్ట్ సమన్వయకర్త గోపాలరావు, సీసీ ఉన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం

గరుగుబిల్లి గ్రామీణం: నాగూరులో శ్రీవేదమాత గాయత్రి దేవాలయంలో సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీవిద్యా సర్వ మంగళాదేవి పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసుశర్మ ఆధ్వర్యంలో అర్చనలు, హోమాలు, సూర్య నమస్కారాలు, రుద్రాభిషేకం చేశారు. శారదా నాట్యమండలి శివభాగవతం ఆకట్టుకుంది.

పునాదులు కదులుతున్నాయ్

రావికోన గిరిజన ఆశ్రమ పాఠశాల భవనం పునాదుల రాళ్లు పట్టువదిలి, జారుతున్నాయి. తూర్పుగోడ నుంచి ఉత్తరం వైపు పునాది మట్టి జారి రాళ్లు తేలుతున్నాయి. గోడలు నాచుపట్టి బీటలు వారుతున్నాయి. ఇక్కడ 3 నుంచి 10వ తరగతి వరకు 159 మంది విద్యార్థులు చదువుతున్నారు. చదువు, వసతి ఈ భవనంలోనే కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. పరిశీలించి, తక్షణ చర్యలకు ప్రతిపాదిస్తామని ఐటీడీఏ ఏఈ గౌరునాయుడు అన్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం.

పునాది రాళ్లు తొలగిపోతున్న దృశ్యం



నాచుపట్టి బీటలు వారుతున్న గోడలు

పారదర్శకంగా పనిచేస్తున్నాం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పోలీసు శాఖ పారదర్శకంగా పనిచేస్తోందని అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారం వాస్తవం కాదన్నారు. ఓ వీధిలో ముగ్గురు మహిళలు, ఓ పురుషుడు తమ వ్యక్తిగత విషయాలను మాట్లాడుకుంటున్నట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. సోషల్‌మీడియాలో తప్పుగా ప్రచారం చేశారని పేర్కొన్నారు. పట్టణంలో అసాంఘిక, అశ్లీల కార్యక్రమాల దాఖలాలు లేవని, పట్టణానికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా పోస్టులు పెట్టొదని హితవు పలికారు. సున్నితమైన అంశాలను నిర్ధారించుకోవాలని సూచించారు. పట్టణ సీఐ బి.వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ, సీఐ

జన్మదిన శుభాకాంక్షలు
నిరంతరం మా సంక్షేమం కోరుకునే మా నాన్నగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ టి.టి.రత్నకుమార్ - సువర్ణసుధారాణి
కమిషనర్, సాలూరు పురపాలక సంఘం
కుమారుడు శామ్యూల్ మధుస్పందన్
కుమార్తె - అల్లుడు పంపాన మనస్విని - అనురాగ్
Software Engineer Software Engineer
మరియు బంధు మిత్రులు

జన్మదిన శుభాకాంక్షలు
మంచితనానికి ప్రతిరూపమైన రత్నకుమార్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ టి.టి.రత్నకుమార్ - సువర్ణసుధారాణి
కమిషనర్, సాలూరు పురపాలక సంఘం
బాలబోలు రవి
మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్, సాలూరు

LIC 70వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
LIC LIFE INSURANCE CORPORATION OF INDIA
మా ఏజెంట్ మిత్రులకు, కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు LIC అధికారులకు, LIC 70వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
గాలి దేవానంద్
డెవలప్‌మెంట్ ఆఫీసర్
పాలకొండ, ఫోన్ : 9440955402

ఇండియన్ ఆయిల్ డే శుభాకాంక్షలు
(01-09-2026)
మా ఖాతాదారులకు, మిత్రులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు ఇండియన్ ఆయిల్ డే శుభాకాంక్షలు.
Indane
ప్రొ॥ సిరిపురపు కన్నారావు
శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ
ఇండేన్ డిస్ట్రిబ్యూటర్స్, సాలూరు
శ్రీనివాస స్టోన్ క్రషర్
కొండకెంగువ రోడ్, రామభద్రపురం
ఛైర్మన్: వాసవి జూనియర్ కళాశాల
దండిగాం రోడ్ - సాలూరు
సాయిశృతి ట్రాన్స్‌పోర్ట్
సాలూరు

(c) eenadu